రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 89. సాయిచరణం సాయిచరణం

ప॥ సాయిచరణం సాయిచరణం - సాయిచరణం మాకు శరణం

సకలలోక సంరక్షకుని - సన్నిధానం మాకు శరణం ॥సాయి॥

చ॥1 మనసు కుంగి కుములు వేళ - మార్గదర్శి సాయి చరణం

దారి లేక తడయు వేళ - తోడు నీడ సాయిచరణం

ఏడుగడ శ్రీసాయిచరణం - నాకు మనుగడ సాయి చరణం ॥సాయి॥

చ॥2 ఎడారినైన నగరినైన - ఎదను కొలువు సాయిచరణం

కలలు నింపి కలము నడిపే - కాంతిదీపం సాయిచరణం

ఇలను మోసే సాయిచరణం - మోక్షమిచ్చే గురుపు చరణం ॥సాయి॥